మహిళలకు సీఎం జగన్ పెద్దపీట

- వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్
- ఘనంగా మహిళా దినోత్సవం


ఏఎంసీ డైరెక్టర్ వెంకటరమణియాదవ్‌ను సత్కరిస్తున్న మహిళా రైతులు


జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లో కేక్ కట్ చేస్తున్న చింతకాయల అనిత


మహిళలనుద్దేశించి మాట్లాడుతున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు


ఏసీపీ శిరీషను సత్కరిస్తున్న సీఐ లూథర్‌బాబు, ఎస్‌ఐ దేవుడమ్మ


చుక్క వరలక్ష్మిని సత్కరిస్తున్న పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రతినిధులు


వేడుకల్లో పాల్గొన్న అతిథులు


సన్మాన గ్రహీతలతో కోలాట మండలి సభ్యులు


మల్కాపురం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆనంద్‌కుమార్,కార్పొరేటర్ సుధ

మల్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జాలరివీధిలోని కల్యాణమండపంలో బుధవారం కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పురుషులతో సమానంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారికి అండగా నిలుస్తున్నారన్నారు. మహిళలకు ఆటల పోటీలు,చిత్రగీతాలపన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- 58వ వార్డు గుల్లలపాలెంలో వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్యను మహిళలు ఘనంగా సత్కరించారు.
- 59వ వార్డు రైతుబజార్ వద్ద స్థానిక మహిళా రైతులు వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు డైరెక్టర్ తోణంగి వెంకటరమణియాదవ్‌ను సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
- మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.
- మల్కాపురం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ దేవుడమ్మను మహిళ కానిస్టేబుళ్లు సత్కరించారు.
- కోరమాండల్ ఆవరణలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ ఉద్యోగుల భార్యలు, చేస్తున్న మహిళా అధికారులు కేక్ కట్ చేసి సందడి చేశారు.


కార్పొరేటర్ లావణ్యను సత్కరిస్తున్న మహిళా కార్యకర్తలు


62వ వార్డు కార్యక్రమంలో కేక్ కట్ చేస్తున్న పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

డీసీసీబీ కార్యాలయంలో..

గోపాలపట్నం: ఆడపిల్లలే కావాలన్న రోజులొస్తున్నాయని ది జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్‌పర్సన్ చింతకాయల అనిత అన్నారు. మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో గల జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి అందరికీ అందించారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళల ప్రధాన్యత పెరిగిందన్నారు. మన బ్యాంక్‌లో ఉద్యోగులు 50 శాతం మహిళలే ఉన్నారని తెలిపారు. బ్యాంక్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ పాలక మండలి సభ్యురాలు ఎం. మహాలక్ష్మి, బ్యాంక్ జీఎంలు డి. అన్నపూర్ణ, డి. శ్రీనివాసరావు, డీజీఎంలు అశోక్ కుమార్, పీవీవీఎస్ నాయుడు, ఎ. అప్పలరాజు, అన్ని బ్రాంచ్‌ల మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం పోలీస్‌స్టేషన్‌లో..

మల్కాపురం : మల్కాపురం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏసీపీ శిరీష పాల్గొని కేక్ కట్ చేసి మహిళా అధికారులు, కానిస్టేబుళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను సిబ్బంది సత్కరించారు. అనంతరం ఎస్‌ఐ దేవుడమ్మను ఏసీపీ శిరీష సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ లూథర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే 58వ వార్డు పిలకవానిపాలెం వద్ద మహిళా దినోత్సవాని పురస్కరించుకుని సాయిబాబా పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రతినిధులు వ్యవసాయ మార్కెట్ బోర్డు డైరెక్టర్ చుక్క వరలక్ష్మిని ఘనంగా సత్కరించారు.

జోన్–5 కార్యాలయంలో..

కంచరపాలెం: జీవీఎంసీ జోన్–5 పరిధి యూసీడీ ఏపీడీ పద్మావతి నేతృత్వంలో జోనల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జోనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డీఎంసీ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై వేడకలు ప్రారంభించారు. మహిళలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీవోలు, ఆర్పీలు, మహిళా ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడలో..

సింథియా: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్ క్రీడామైదానంలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు పర్యవేక్షణలో వార్డు మహిళా నాయకురాలు మసేనమ్మ, భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు విశాఖ డెయిరీ చైర్మన్, పశ్చిమ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలు ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు.

- జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో విశాఖ పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షురాలు తోట రత్నం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తోట రత్నం మాట్లాడుతూ స్త్రీ ఆదిశక్తి అని, ఆడవాళ్లు ఎందులోనూ తక్కువ కాదని, ప్రతి రంగంలోనూ ఆడవాళ్లు మగవారితో పాటు సమానంగా పోటీపడుతున్నారన్నారు. అనంతరం పలువురు మహిళలను ఘనంగా సత్కరించడంతో పాటు చీరలు పంపిణీ చేశారు.
- ధాన్ ఫౌండేషన్ మల్కాపురం కళాంజియ సమాఖ్య ఆధ్వర్యంలో 40వ వార్డులోని ఏకేసీకాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, ఫౌండేషన్ రీజనల్ కోఆర్డినేటర్ శైలజ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని చెప్పారు. మరింత ప్రోత్సాహం అందిస్తే ఏదైనా సాధించగలరన్నారు. కార్యక్రమంలో సుభాషిని, రజిని, ఉమామహేశ్వరి, కళాంజియ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీనివాస సంకీర్తన కోలాట మండలి ఆధ్వర్యంలో

గోపాలపట్నం: జీవీఎంసీ 52వ వార్డు గణేష్‌నగర్ ప్రైవేటు కల్యాణ మండపంలో శ్రీనివాస సంకీర్తన కోలాట మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాతృ సంస్థ అధ్యక్షురాలు టి. లక్ష్మి, స్త్రీ వైద్య నిపుణురాలు మంజుల, ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ ఏఎస్‌ఐ సుబేదాబేగం, అడ్వకేట్ మమ్మి గ్రేస్, కోలాటం టీచర్ కమల, కూచిపూడి శిక్షకురాలు అరుణకుమారి, కళాకారిణి ఝాన్సీభాయ్‌లను ఘనంగా సత్కరించారు. జేసీఐ వైజాగ్ సిటీ సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపాత్రుని చక్రవర్తి, సాయి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

డిప్యూటీ మేయర్‌ను కలిసిన మారుతీప్రసాద్



మారుతీ ప్రసాద్‌ను అభినందిస్తున్న డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్

గోపాలపట్నం: జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌ను ఆయన ఇంటి వద్ద వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం జోనల్ కోఆర్డినేటర్ వంకాయల మారుతీప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మారుతీ ప్రసాద్‌ను జియ్యాని అభినందించారు. కష్టపడే వ్యక్తిత్వం ఉన్న మారుతీప్రసాద్‌కు పార్టీ తగిన గుర్తింపు ఇచ్చిందన్నారు. ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు కోఆర్డినేటర్‌గా నియమించి తనను గుర్తించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మంత్రి అమర్‌నాథ్, జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవివర్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రేయస్సే లక్ష్యం


కార్మిక కుటుంబాలకు మంజూరు పత్రాలు అందిస్తున్న షిప్‌యార్డ్ చైర్మన్ హేమంత్‌ఖత్రి

సింథియా: హిందూస్థాన్ షిప్‌యార్డ్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా సంస్థ పనిచేస్తుందని షిప్‌యార్డ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్‌ఖత్రి అన్నారు. షిప్‌యార్డ్‌కాలనీలో ఆధునికీకరణ చేసిన కార్మికుల నివాస గృహాలను బుధవారం ఆయన పునః ప్రారంభించారు. కార్పొరేట్ ప్లానింగ్ డైరెక్టర్ జేపీ గుప్త మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజున కార్మిక కుటుంబాలకు ఇళ్లు అప్పజెప్పడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో షిప్‌యార్డ్‌కు మరిన్ని ఆర్డర్లు రాబోతున్నాయని, గుర్తింపు యూనియన్ సలహాల మేరకు కాలనీ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో షిప్‌యార్డ్ ఉన్నతాధికారులు, గుర్తింపు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

విశేషంగా పుష్పయాగం

సింహాచలం: సింహగిరిపై ప్రాచీన రామాలయంలో నిర్వహిస్తున్న సీతారామాలయ వార్షిక కల్యాణోత్సవాలు బుధవారం రాత్రితో ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారికి పుష్పయాగం విశేషంగా నిర్వహించారు. సీతారాముల ఉత్సవమూర్తులను వేదికపై అధిష్టంపజేసి షోడశోపచార పూజలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో స్వామికి అర్చన చేశారు. విశేషంగా హారతులు అందజేశారు.

లక్ష్మీదేవికి అష్టోత్తర సేవ


ప్రత్యేక అలంకరణలో లక్ష్మీ దేవి

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ కాలనీ సెక్టార్–6లోని వేంకటేశ్వర స్వామి, ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో కొలువైన శ్రీలక్ష్మీదేవి అమ్మవారికి బుధవారం అష్టోత్తర సేవ నిర్వహించారు. 108 కలశాలతో అత్యంత వైభవంగా ఈ సేవ జరిపారు. పంచామృతాలు, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారికి ప్రీతికరమైన తామర పువ్వులు, పలు రకాల సుగంధ పుష్పాలతో పూజ జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


ఓటర్లకు కరపత్రాలు అందిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు తదితరులు


పాతగోపాలపట్నంలో ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు


పట్టభద్రులతో పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభ


60వ వార్డు పరిధిలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సురేష్

మల్కాపురం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ తేదీ సమీపించడంతో ప్రచారం ఊపందుకుంది. బరిలో ఉన్న అభ్యర్థుల తరపున ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధ్యానత ఓటు వేయాలని 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణ,వేణు పాల్గొన్నారు.

- 60వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ సభ్యుడు పి.వి.సురేష్ పట్టభద్రులను కలిసి సీతంరాజు సుధాకర్‌కు తొలి ప్రాధ్యాన్యం ఇవ్వాలని కోరారు.
- పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కె. రమాప్రభ మల్కాపురం తదితర ప్రాంతాల్లో ప్రచారం సాగించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఉరుకూటి బాబురావుయాదవ్,లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాత గోపాలపట్నంలో ..

గోపాలపట్నం: జీవీఎంసీ 91వ వార్డు పాత గోపాలపట్నంలో జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఎమ్మెల్సీ ఓటర్లను కలసి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వరుస సంఖ్యలో మూడో నంబర్‌లో ఉన్న సుధాకర్ పేరు వద్ద ఉన్న బ్లాక్‌లో 1వ నంబర్ వేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, జి. అప్పలస్వామి, చుక్క పైడిరాజురెడ్డి, పీఎస్ రాజు, ఉష తదితరులు పాల్గొన్నారు.

జాలరివీధిలో..

మల్కాపురం : సీతంరాజు సుధాకర్‌ను మన మంతా గెలిపించుకోవాలని, ఆయన గెలుపును ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో మల్కాపురం జాలరివీధి వద్ద గల కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీతంరాజును అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని వైఎస్సార్‌సీపీ సత్తా చాటాలన్నారు. కార్పొరేటర్ కొణతాల సుధ, 63వ వార్డు పార్టీ ఇన్‌చార్జి పిలక రామ్మోహన్‌రెడ్డి, కొల్లి నూకరెడ్డి, దాడి సత్యనారాయణ, సోనూ, బూస అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింథియా: జీవీఎంసీ 40, 62 వార్డుల్లోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్లు గుండపునాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను కోరారు.

మాధవ్‌కు మద్దతుగా..

బీజేపీ బలపరిచిన అభ్యర్థి పీవీఎస్ మాధవ్‌కు తొలిప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు కోరారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ములకలపల్లి ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


58వ వార్డులో బ్యాలెట్ నమూనా చూపిస్తున్న కార్పొరేటర్ లావణ్య


అప్పలనర్సయ్య కాలనీలో ప్రచారం చేస్తున్న యతిరాజుల నాగేశ్వరరావు


ఓటర్లకు నమూనా బ్యాలెట్ అందిస్తున్న కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు

గురుకుల విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, ప్యాడ్‌లు అందజేస్తున్న సుందర్

ఆరిలోవ: శ్రీకృష్ణాపురంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను సామాజిక కార్యకర్త కోలపల్లి ఉదయ సుందర్ బుధవారం అందజేశారు. పరీక్ష ప్యాడ్, పెన్సిల్, పెన్, డ్రాయింగ్ మెటీరియల్‌తో కూడిన కిట్లను ఇక్కడ విద్యార్థులకు అందజేశారు. గురుకులంలో మిగిలిన తరగతుల విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు జాగ్రత్తలు చెప్పారు. క్రమశిక్షణతో చదువుకుని తోటివారికి సహాయం అందించగలిగే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గురుకులం ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

నాటి ఉద్యమం.. నేటి తరానికి స్ఫూర్తి


జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద దీక్షలో పాల్గొన్న కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నాయకులు

సీతమ్మధార : సీతమ్మధార: విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు అనే నినాదం నేపథ్యంగా జరిగిన నాటి ఉక్కు ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వరరావు అన్నారు. విశాఖ ఉక్కును విక్రయించరాదని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష బుధవారం నాటికి 704వ రోజుకు చేరింది. దీక్షలో కాంట్రాక్ట్ కార్మికులు కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ రైతులు సాగించిన పోరాట ఫలితంగా మోదీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. ఉక్కు నిర్వాసితులు చేసిన ప్రాణత్యాగాలను బీజేపీ సర్కారు గుర్తు చేసుకోవాలన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తే దేశంలో నంబర్ వన్ పరిశ్రమగా ఎదుగుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఐఎన్‌టీయూసీ హెచ్‌పీసీఎల్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నాయకులు తాతబాబు, వై.నర్సింగరావు, టి.రామకృష్ణ పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో ఆయుష్యహోమం


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

డాబాగార్డెన్స్: కనకమహాలక్ష్మి దేవస్థానంలో బుధవారం అమ్మవారి జన్మ నక్షత్రం (ఉత్తరా నక్షత్రం) పురస్కరించుకుని ఆయుష్య హోమం జరిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించిన పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ప్రతి నెలా ఉత్తరా నక్షత్రం రోజున ఉదయం 9 గంటలకు నిర్వహించే ఆయుష్య హోమంలో పాల్గొనదలిచే భక్తులు రూ. 2,516 పూజా రుసుం చెల్లించి పూజలో పాల్గొనవచ్చని ఆలయ ఈవో కె. శిరీష తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నెంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్0806081లో చెల్లించి, ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసిన వారు వివరాలు, పూజ జరిపించాల్సిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నంబరును 8985515989 వాట్సాప్ నెంబరుకు పంపవచ్చు. కార్యక్రమంలో ఈవో శిరీషతో పాటు ఏఈవో వెంపలి రాంబాబు పాల్గొన్నారు.

అట్టహాసంగా ముత్యాలమ్మ తొలేళ్లు


ముత్యాలమ్మ అమ్మవారు

నేడు ప్రధాన పండగ

సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి, బంగారమ్మపాలెం గ్రామాల్లో కొలువైన ముత్యాలమ్మ పండగలో భాగంగా బుధవారం తొలేళ్ల సంబరాన్ని వైభవంగా నిర్వహించారు. వేకువ జాము నుంచి ఆయా గ్రామాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకాపల్లిలోని ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి గురువారం జిల్లా నలుమూలలు నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. అందుకు తగ్గట్టుగా కమిటీ ఏర్పాట్లు చేసింది. అనుపు మహోత్సవంలో భాగంగా గురువారం రాత్రి నిర్వహించనున్న సాము గరిడీలు, బాణ సంచాపోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

వైభవంగా ఎల్లమ్మ తల్లి పండగ

ఏయూక్యాంపస్: జీవీఎంసీ 20వ వార్డు పెదవాల్తేరు గ్రామం మద్ది వారి పెద్దిల్లు ఆధ్వర్యంలో సెక్టార్ 5 ఎంవీపీ కాలనీలో ఎల్లమ్మ తల్లి పండగ మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మద్ది అప్పలరాజు రెడ్డి, మద్ది ప్రసాద్ రెడ్డి, మద్ది లక్ష్మణ్ రెడ్డి, మద్ది రమేష్ రెడ్డి మద్ది అప్పల రెడ్డి, మద్ది గుర్నాథ్ రెడ్డి, అప్పల రెడ్డి తదితర భక్తులు, మద్ది వారి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉద్యమం మరింత ఉధృతం


755వ రోజు దీక్షలో పాల్గొన్న కార్మికులు

కూర్మన్నపాలెం: కేంద్ర ప్రభుత్వం కార్మికులు చేస్తున్న ఉద్యమానికి ఎన్నో ఒత్తిళ్లు, మరెన్నో అడ్డంకులు సృష్టించినా ఉక్కు సంకల్పం ముందు నిలబడలేవని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. పైగా రెట్టించిన ఉత్సాహంతో ఉద్యమం ఉధృతం చేస్తున్నారన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 755వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరంలో బ్లాస్ ఫర్నేస్ విభాగానికి చెందిన కార్మికులు కూర్చున్నారు. విశాఖ ఉక్కును ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామని కేంద్రం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తే ఒప్పుకోబోమన్నారు. దీక్షలో నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం రేపు

అక్కిరెడ్డిపాలెం: ఈపీడీసీఎల్ జోన్ – 2 కణితిరోడ్డు 11 కేవీ ఫీడర్ పరిధిలో 33/11 కేవీ బీహెచ్‌పీవీ సబ్ స్టేషన్‌లో విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని జోన్–2 ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. పంతులుగారి మేడ, చట్టివానిపాలెం, చిట్టినాయుడు కాలనీ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని పేర్కొన్నారు.